Regd No. N. 45 M 3813

వెల ఒక అణా

102842

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ ఆశ్వీయుజ బ॥౧౫ (౧౮-౧౧-౧౩౫౦ ఫ.) సోమవారము సంచిక ౪౭

★ ఇటలీ బ్రిటను : నౌకల యుద్ధము ★

★ మొదటి సత్యాగ్రహము ★

బ్రిటిషు ఇటలీల నౌకలకు ఘోరయుద్ధము

ఇటలీ బ్రిటనుల యుద్ధములోని విశేషాలు

అక్టోబరు ౧౪ వ తేదినుండి ౧౬ వ తేదివర కు వచ్చినవార్తలలో బ్రిటిషునౌకలకును ఇటాలి యనౌకలకును సిసిలీతావల జరిగినయుద్ధము నుగురించినవార్త గొప్పవిషయము అజాక్సుఅను బ్రిటిషువారి క్రూయిజరకరమునౌక మధ్య ధరాస ముద్రములోని మధ్యభాగములయందు పనిచే యుచుండినపుడు అక్టోబరు ౧౨ వ తేది దాని కి సమీపముననిటాలియ నౌకలు కనిపించెను. ఆవిడి స్ట్రాయరకొత్తవి అవి సిసిలీదీవియొక్క ఆగ్నే యమున్ను తతీరమునకు ౭౦ మైళ్ళదూరములో క నిపించెను. అజాక్సునౌక వెంటనే రెండుఇటాలి యను డిస్ట్రాయరులను నీటముంచెను. తర్వాతకొద్ది సేపటికి ఇటాలియనుల ఒక పెద్ద క్రూయిజరున్ను నాలుగుడిస్ట్రాయరులున్ను కనిపించెను. మరల అజాక్సుపోరాడి ఇటాలీయుల ఒకడిస్ట్రాయరు నుకంటుపడవేసెను. తక్కినఇటాలియనౌకలు పారిపోయినవని, తరువాత అజాక్సునకు తెలిసిన ది. యూర్కు-అను బ్రిటిషుఓడ సహాయమునకై వచ్చెను. కాని వారిరాత్రికిపురల ఏమియుజరుగ లేదు. బ్రిటిషునౌక కొన్ని విమానాలసహాయము తో కంటపడగొట్టబడిన ఇటాలియడిస్ట్రాయరు జాడదీసెను. అప్పుడు అత్రుసునౌక వెంట మరి యొకడిస్ట్రాయరుతోడుగానుండెను. కాని అజా క్సుకనపడగానే ఆతోడువచ్చిననౌక సిసిలీవైపు పారిపోయెను. శ్రమకొలములో యార్కునౌక వచ్చి దెబ్బతినియుండిన ఇటాలియనౌకలోనుం డిన నావికులనందరిని దించి, ఆనౌకను నీట ముంచెను సముద్రమధ్యలో వాగబెట్టబడిన ఇ టాలియనావికులసంగతిని ఇటాలియాధికారుల కు వైర్లెస్ ద్వారా బ్రిటిషువారు తెలిపిరి అజాక్సు నౌకకు పెద్దదెబ్బలు తగులలేదు. తర్వాత బ్రిటిషు యుద్ధనౌకలను ఇటలీవిమానాలు దాడిచేసెను. బ్రిటిషువారు నాలుగుఇటలీవిమానాలను క్రిందకూల్చివేసినట్లు మన్నారు. ఇటలీవారు రెండుబ్రిటి షునౌకలపై దెబ్బలుకొట్టితిమనినారు.

మధ్య ధరాసముద్రములో బ్రిటిషు జలాంతర్గామియొకటి ఇటలీవారి సారోవారేవుపై ఫిరంగులువేసి ఒక సాయుధ వాణిజ్యనౌకను "ఈ" బోటులతోడుగలదానిని జినోవాకేవుకు మునిచివేసెను. మరియొక సాయుధ వాణిజ్య నౌకనుకూడ బ్రిటిషుజలాంతర్గామి ముంచెను, మరియొక బ్రిటిషు జలాంతర్గామి నేపిల్సుకేవుకు గా ఇటలీవారికి పదార్థాలను గొనిపోవుచుండి న ఓడనుముంచివేసెను ఇంకొక బ్రిటిషుజలాం తర్గామి బెంఘాజకేవుకు ఇటలీవారిపదార్థాలను గొనిపోవుచుండిన ఓడనే ముంచివేసెను, అక్టో బరు ౧౨ వ తేదిరాత్రి బ్రిటిషువిమానాలు యుద్ధనౌకలతోచేరి సిద్ధిబారానీలోనున్న ఇటలీసేన లపైకి బాంబులుప్రయోగించెను అక్టోబరు ౧౪ వ తేది బ్రిటిషుదళము సిద్ధిబారానివద్దనుండు ఇ టాలియుసేనలపై తుపాకులుగుండ్లుకాల్చినవి

మధ్య ధరాసముద్రములో "లివర్పూల్" అను బ్రిటిషుఓడ ఇటలీవారి టార్పెడోలను గొనిపోవుచుండిన విమానాలదెబ్బకు గురియైనదెను

ఇః మిగిలినఅంశాలు ఆఫ్రికాలో ఇటలీవారి సైనికప్రధానస్థలాలపై బ్రిటిషువిమానాలను బ్రి టిషువారి సైనికప్రధానస్థలాలపై ఇటలీ విమానాలును, బాంబులువేయుచుండుటయు, ఇటలీ కి పురోముఖసేనలచిన్నదాడులు, విమానాల దాడులు ప్రతిరోజుజరుగుచునేయున్నవి. పురో ముఖసేనల సంఘర్షణలు చెప్పదగినంత ముఖ్యమైనవిషయాలుకావు, విమానాలదాడులలో ౧౬

అక్టోబరు ౧౪ వ తేదినాడురాత్రి బ్రిటిషువిమానాలు టోబ్రుకుపై బాంబులు తీవ్రముగావేయుటచే అక్కడి గొడ్డులు,కొన్నిభవనములు నాశనము య్యెను.

ఇటలీకష్టస్థితి

ఇప్పుడు ఇటలీలో బొగ్గు పెట్రోలు, ఇనుము, వృక్షఫలతైలములు, కొయ్య, క్రోమైటు, నికెలు, తగరము చాలినంత లేనేలేక అవస్థగానున్న దట.

ఈడన్ గారి రాక

బ్రిటిషుప్రభుత్వపుయుద్ధశాఖ కార్యదర్శి అన్థొనీ ఈడన్ గారు అక్టోబరు ౧౬ వ తేదినాటికి ఈజిప్టుచేరి అక్టోబరు ౧౭ వ తేదినాడు ఈజిప్టురాజా ఫరూకు గారితోను ఈజిప్టులో ముఖ్య రాజకీయనాయకులతోను సంభాషించిరి, ఈజిప్టుకవచ్చేటప్పుడు వారు గిబ్రాల్టరులో బ్రిటిషుసేనలను సౌనికసేనలను చూచిరి. ఈజిప్టుపై ఇటలీదండయాత్రవిషయంలో వెంటనే ఇటలీతో యుద్ధము ప్రకటించవలెననికోరిన కొందరు ఈజిప్టు మంత్రివర్గసభ్యులు తక్కినసభ్యులు అంగీకరించనందువలన రాజీనామానిచ్చియుండిరిగదా! ఆవిషయములో యుద్ధపక్షములకునేదో ఒక అంగీకారము కుదుర్చి వీలగునేమోయత్నించుటకును, మధ్యధరా సముద్రముచుట్టుదేశాలలో బ్రిటిషుసేనల ఏర్పాటులు బాల్కనుదేశాలమీదుగా నాజీసేనలదూకినచో (మాకేటట్లున్నది, ఎదుర్కొనుటకుచాలియున్నవా లేదాయని కనుగొనుటకును ఈడన్ గారు వచ్చినట్లున్నది.

హైద్రాబాదు స్టేట్ కాంగ్రెసు సత్యాగ్రహం

హైదరాబాదు(దక్కన్), అక్టోబరు ౧౬

(౧) మోతీలాల్ మంత్రి
(౨) అమృతరావు దేశపాండ్యే,
(౩) నంజీ వోహరా,
(౪) హీరాలాల్ కోటీచా,

అనువారిని గాంధీగారు పసందుచేసి సత్యాగ్రహానికై ఏర్పాటుచేసియుండిరి. వారు ౧౬ అక్టోబరునాడు ఔరంగాబాదులో సత్యాగ్రహంచేసినారు వీరు వీధులలో హైదరాబాదు సంస్థానంలో బాధ్యతాయుతప్రభుత్వం స్థాపితం కావలె ననుఅను మున్నగునినాదాలను బోధించు కరపత్రాలు పంచిపెట్టినారు. వారిని పోలీసువారు నిర్బంధంలోయుంచి హైదరాబాదుకగొనిపోయినారు హైద్రాబాదు ప్రభుత్వానికి మహాత్మా గాంధీగారు జాబువ్రాసినారనిన్ని ఈనలుగురికిప్పుడు యిచ్చిరులకు సత్యాగ్రహానికి అనుమతి యియ్యవలెనన్ని వ్రాసినారని తెలియవచ్చుచున్నది

ఈనలుగురిని పోలీసులు పట్టుకొనబోవుచున్నదని పసిగట్టిరట్టు వారు తెల్పుకొంటూయు ఆని తెలిసినా పోలీసువారు పిలువక్కపోయిరట. అందుచేత వారు రాత్రులు మాకు ఇచ్చేవరకు మేముభోజనంచేయము అని ఉపవాసవ్రతాన్ని ప్రారంభించినారట.

కలహం అబద్ధం

నారాయణపేట ౧౭అక్టోబరు.

ప్రభుత్వప్రకటనశాఖ యిట్లు తెలుపుచున్నది.

కొన్నిపత్రికలలో మహబూబునగరం జిల్లాలో నారాయణపేటలో ఒకపల్లకీ ఊరేగింపు సందర్భములో గుండాలు అల్లరి చేసినారనియు, ౧౫-౨౦మందికి గాయాలు తగిలినవనియు వ్రాసినారు. ఇదిఅతిశయోక్తి. అసలుసంగతేమంటే కొంతమందిగుండాలు ఆటంకము కలిగించిరి నిజమే. అందుపై పల్లకిమోయువారు అదరుకొని పల్లకిని నేలపైపెట్టి పలాయితులైనారు. పోలీసు వారిపల్లకిని యజమానులకు తర్వాత యిచ్చివేసినారు. ఒకేఒక్కనికి కొద్దిదెబ్బలు తగిలినవి. ఆంతే తర్వాత హిందూ ముసల్మానులు సమాధానపడుచున్నారు అంతటితో కథ ముగిసింది,

బర్మారోడ్డుపై జపాను బాంబులు

బర్మారోడ్డులో చైనావారి భాగంపై జపానువిమానాలు ఇండోచైనాలోనుండి వచ్చి బాంబులువేసినవి- ఆరుకుపై ఆరోడ్డు ఉపయోగించుటకు పనికిరాకుండ చేసినది-అక్టోబరు౧౭వతేదిరాత్రి ౫౦౦లారీలు యుద్ధ సామగ్రితో చైనానుండి బయలుదేరినవి- ఒక్కదానికైనా దెబ్బ తగుల లేదు-

ఇంగ్లీషు ఛానలులో నౌకాయుద్ధము

నాజీనౌకలు పారిపోవుట

బ్రిటను-జర్మనీలయుద్ధంలో ముఖ్యతమమైన విషయము ఇంగ్లీషు ఛానలులో బ్రిటిషు జర్మను నౌకలకు యుద్ధము. అక్టోబరు౧౭వతేది ఉదయము బ్రిటిషువిమానాలు సెస్టురేవు పడమటగా నాలుగు జర్మనుడిస్ట్రాయరులను కనిపెట్టినవి-వాటితో పోరాడుటకు బ్రిటిషుసేనలు పోయెను- మధ్యాహ్నము ఒక బ్రిటిషుక్రూయిజరు జర్మను నౌకల నెదిరించెను జర్మనునౌకలు కొంతదూరము నడచి వెనుకకుమరలి పారిపోయినవి. వాటిని బ్రిటిషునౌకలు వెంటాడెను- ఆనౌకలపై జర్మను విమానాల దాడి తీవ్రముగా బ్రిటిషు విమానాలు వాటి నెదిరించెను

ముస్తఫా

కమాల్

—ఆదర్శపురుషుడు- సంస్కర్త- ప్రజా ప్రభుత్వస్థాపకుడు- ప్రపంచ వీరుడు- తుర్కీనియంత

జీవితము

(రెండుభాగములు)

చదివి తీరవలెను

వెల తపాలావ్యయముతో ౧౫ అణాలు

వలయువారు- దేశోద్ధారక గ్రంథమాల సికింద్రాబాదు

వినోబభావుగారి సత్యాగ్రహము

పానార్ గ్రామంలో ఉపన్యాసము

గాంధిమహాత్ముని చేతప్పటికే వైక సత్యాగ్రహిగానియుక్తుడైన వినోబా భావేగారు అక్టోబరు ౧౫వతేది మధ్యాహ్నము మహాత్మునితో సంభాషించిరి. మహాత్ముడువారినాశీర్వదించి పంపిరి

అక్టోబరు ౧౭వతేదినాడు వినోబాగారు పానారులో ఉపన్యసించిరి. మూడు వందలమంది జనమువినవచ్చెను. అందు సేట్ జమ్నలాల్ బజాజ్, మహాదేవదేశాయి, మరియు సుమారు ౫౦ మంది ఆశ్రమనివాసులున్ను ఉండిరి.

సుమారు వర్ధానుండి ౫ మైళ్లదూరములో నున్నది. ఇక్కడికి భావేగారు ౧౭వతేదిఉదయమే వచ్చిరి భావేగారుపన్యసించుటకు ముందుగావారికి ఖాదీపుష్పహారాలువేసిరి

కాంగ్రెసు గ్రేటుబ్రిటనుకు యుద్ధములో సహాయముచేయకుండుటకు నైతికకారణములుగలవని భావేగారుచెప్పిరి. భారతదేశమునకు ప్రజాస్వామికవిధానమును నిరాకరించుచు, తాను ప్రజాస్వామికవిధానముకొరకే పోరాడుచున్నట్లు గ్రేటుబ్రిటను ఎందుకు చెప్పుకొనుచున్నది-అనిఆశ్చర్యకరముగ నున్నదనిరి.

జాతీయప్రభుత్వముకొరకై కాంగ్రెసుకోరిన కోరికనిరాకరించబడినదిగనుకను, యుద్ధము లోపనికై వాక్స్వాతంత్ర్యము నిరాకరించబడినదిగనుకను, భారతదేశమువాని ఇష్టప్రకారమైనకో యుద్ధములో ఒకపక్షముచేరినదేశముకాదనియు బలవంతముగా యుద్ధములో ఉంచబడినదనియు ప్రకటించుటకు ప్రభుత్వమువారు సిద్ధముగ లేరు గనుకను-యుద్ధమునకు ప్రతికూలముగ ఆందోళన చేయుటఅవసరమని భావేగారుచెప్పిరి.

ప్రభుత్వమువారు గమనించుచుండుట

గాంధిమహాత్ముని సత్యాగ్రహప్రకటనవలనకలిగినపరిస్థితినిగూర్చి కేంద్రప్రభుత్వమువారును, సత్యాగ్రహముజరిగిన చోటుఉండెడి మధ్యరాష్ట్రప్రభుత్వమువారును మెలకువతో ఆలోచించుచున్నారు.

వినోబ భావే గారి రెండవ ఉపన్యాసము

వినోబ భావేగారు అక్టోబరు౧౮వతేది ఉదయం వర్ధానుండి ౯ మైళ్ళలోనుండు పర్గాబ్రానుగ్రామంలో ఎత్తైన నుంచు దేవాలయమునుండి రెండవ యుద్ధవ్యతిరేకోపన్యాసమును చేసిరి. మొదటి ఉపన్యాసంలో చెప్పినవిషయాలనే చెప్పిరి. సభలో మహాదేవదేశాయి, సేట్ జమ్నాలాల్ బజాజుగారలు ఉండిరి. ఈ ఉపన్యాసము జరుగుననికూడ ముందుగానే గాంధి మహాత్ముడు మేజిస్ట్రేటుకు తెలిపియుండెను.

సి.ఆర్. రెడ్డిగారి షష్టిపూర్తి

ఆంధ్ర విశ్వకళా పరిషత్తు అధ్యక్షులగు డాక్టర్ సి. ఆర్. రెడ్డిగారి షష్టిపూర్తిఉత్సవము ౧౯౪౦ డిసెంబరు ౧౦వతేది జరుగును. ఆనాడుఆ విశ్వకళాపరిషత్తు భవనమందు రెడ్డిగారి విగ్రహమునకు గోమ్మటమ్మటకు చేయించినదానికి,ఆవిష్కరణోత్సవము మదరాసులో కళలు,చేతిపనులు నేర్పుటకై ప్రభుత్వమువారు ఏర్పాటుచేసినట్టి విద్యాశాలయొక్క ప్రిన్సిపాలు డి.పి. రాయ్ చౌదరి యం.బి,ఇ.గారిచే చేయించుటకు పరిషత్తువారెల్లరుఅగుగవర్నరుగారు అంగీకరించినట్లు పరిషత్తు రిజిస్ట్రారుగారు మాకు ప్రకటనార్థము తెలియజేసినారు,

చైనావారు తిరిగిస్థానాలను పట్టుకొనుట

షాంఘాయికివి, హాంకౌకు మధ్యనమాతంగ్ అనుచోటిని చైనావారు యాంగ్స్ నదికి ... గెట్టుపై అనుకోజాలుయుద్ధము చేసి ... పానుండి తిరిగిపట్టుకొనినారు.

జపానువారు సెప్టెంబరునెలలో పట్టుకొనియుండిన "కాన్ గో", "కస్సీ మొల్లర్" అను రెండు బ్రిటిషుఓడలనువదలినారు. బ్రిటిషు ... మొలపెట్టుకొనినను ఇంకను మూడుఓడలను జపానువారు వదలకున్నారు.

అక్టోబరు ౧౭వతేదినాడు జపానువారి విమానాలు కుమ్మింగుపై బాంబులువేసినప్పుడు ... అమెరికా, బ్రిటను, జర్మనీలప్రభుత్వముల ... కియ్యబడిన కార్యాలయములు కొద్దిగా దెబ్బతినెను.

ప్రకటన

అజామహాళమే నిజామతు ఆబుకారీ

ముల్కిసర్కారుఆలీ శ్రీగేజాగీరాతు

అందరికీ సేందిజాగీరాతుకిద్వారా తెలియజేయడమేమనగా ౧౩౪౯ ఫసలీ సాలుయొక్క చెక్కులతమని మెందటిపరిమాయం చౌ॥౦౧౫॥ చౌ॥౨౩ అబారు మరియు చౌ॥౩ నుండి ౧౩౪౦ ఫసలీ తారీకులతో రెండవపరియాయం చౌ॥౧౫ నుండి ౧౩౪౦ ఫసలీ మూడవపరియాయం చౌ॥౫ బహమన్ ... ౧౩౫౦ ఫసలీ దఫ్తరుయొక్క శెల్కయుందుకొనగలరు నక్కయావన్మంది జాగీరుదారు సమక్షంగారు సా॥గార్లు తారీకు మొక్రరాలో చెక్కు పొందగలయింతలోగాచేసుకొనవలెను ... రాశాగారీకులలో చెక్కులు పొందవిషయమున బాకికకుంరాగలచెక్కులు కిస్తుమిహా ఆకర్ ౧౩౫౦ ఫసలీకైనయిచ్చుటచును.

మదదుగారు నాజం.

అమృతకమునకు సిద్ధము

హాలి, కల్దారు

మారకము జంత్రి

లేక

కల్దారు, హాలి

మారకము జంత్రి

రెండువందల పేజీలు

కరీదు రూ. 1—0—0 కంపెనీ.

శ్రీ రామా బుక్ డిపో,

సికింద్రాబాదు

వెర్రివేంగళప్ప కవిలెకట్ట

బలేఉపాయం

యారుజంగూ!

హైద్రాబాదుదినం యావద్భారత దేశమంత టాచేయవలెనని నవాబ్ బహద్దర్ యార్జంగుగారు ఆజ్ఞాపించినారు ఇదివరలో ముస్లింలీగువారు రెండుమూడు కార్యాలు చేసిఉండిరి (౧) విముక్తిదినం కాంగ్రెసుమర్మాత్ముల దౌర్జన్యాలనుండి ముస్లిములు విముక్తి పొందినారని సంతోషం వెలిబుచ్చుటకుచేయుట। అయితే దౌర్జన్యాలేవయ్యా అంటే ఉన్నవి. కట్టుకట్టలుగా వ్రాసిపెట్టినాం అన్నారు, (౨) రెండవది పాకిస్థాన్ దినం ఇది ఉల్టాతిరిగింది హిందూస్థాన్ దినమే యొక్కువ మందితిరుగులుచేసినారు ఇప్పుడు "యార్ జంగు" గారు మరో దినం ఏర్పాటు చేసినారు, పూర్వంవాటివలె ఈ దినం బాగా జరుగకేదుఅనే అప్రతిష్ఠతేకుండాచేసినారు రంజాన్ ఆఖరుదినం శుక్రవారం ప్రతిప్రాంతంతురకులు మసీదులలో తప్పకుండా చేరుతారు సాంప్రదాయంగా ఒకతీర్మానంచేసిపారేస్తారు ఇంకేముంది కోట్లముసల్మానులు బహద్దరుగారిఆజ్ఞాపరిపాలనంచేసినట్లే! ఉపాయమంటేఇట్లాఉండాలె యార్జంగు సీధాసాదా పఠాన్ అనుకోవిఉంటిమి మంచిరాజకీయ పేచీ మనిషిగా కనబడుచున్నారు

నామకరణాలు

భారతదేశమంతా ఒకవిధంగాఉచ్చరిస్తే మన బ్రిటిషాంగ్లసోదరులు మరోవిధంగా నామకరణాలుచేస్తుంటారు ఏండ్లతరబడికూడా అట్లే వ్రాస్తుంటారు సవరించుకోనే సవరించుకోరు మనగుల్బర్గావారు జిన్నాగారికి ఖాయిదె ఆజం అనిబిరుదునిచ్చిరి దాన్ని మనఆంధ్రులు "కైదీ ఆజం" అంటారు మనభాయిదెమిల్లత్ బిరుదం అక్కడపాకలేదు లేకుంటేదాన్ని కైదీమైలాటుఅనేవారే అబుల్ కలాం అజాద్ గారిని ఎన్ని తరహాలలోపడీ పట్టించుచున్నారో చూడండి అబ్దుల్ కలంఆజదు అనివ్రాస్తారు అన్నీ హాస్యాలే మరిహస్రాల్ అనుపదాన్ని హార్తాల్ చేసి తుదకు హారతాళముగాచేసినారు శివశివా! శాంతంపాపం మనబహద్దర్ యార్జంగు బహద్దురుగారికి కలిగినగ్రహచారంచూడండి ఇతనికి రెండు బహద్దరులెందుకు సాధారణంగాబహద్దరు తుదకే ఉండేదివిన్నాం మొకటఉండేదిఎందుకు అది తప్పుఅనితర్కించుకొని అస్సల్ మూలమైనపేరు నేమొగరగొట్టి యార్ జంగుబహద్దరుఅని వ్రాస్తున్నారు ఇక పాకిస్థాన్ గతి చూడండి, పకిస్థాన్, కిపస్థాన్, అంటారు ఖాక్సార్ అనేపదాన్ని ఖస్కార్, కస్కార్ కక్సర్, ఖాసార్ అని యెన్నెన్నోవిధాలఅంటారు కానిఖాక్సార్ అనిమాత్రంఅనవేలనను ~~సింధులోని~~ ~~యాంటీపాకిస్థాన్ అని చెప్పిన పత్రిక~~ ... ఉర్దూలో "అలీ" అనునదిలేమ అలీశద్దమేచున్నారు కాని మనవారు మహమ్మదలీ యూసుఫలీ అనుటకుమారుగా మహమ్మదాలీ యూసుఫాలీఅని వీరికింతా స్త్రీత్వమూ పాదింపచేయుచున్నారు

కిప్పలు రప్పలు

"యార్ జంగు" గారు బెజవాడలో ఉపన్యసిస్తూ మేముకప్పలను తేళ్లను, రప్పలను, పాములను, పూజించములన్నారు దీనికి ముఖసిరిందారీబాదు సనాతనులేమంటారో? యార్జంగుగారుఇంకా ఇట్లన్నారట-మేము మనుష్యులను ముట్టితే బావిలో ఏటిలో మునిగిరాము మరి దీనికేమంటారో సికింద్రాబాదులో స్వయంభువులైన సనాతన ధర్మప్రచారకమండలి నాయకులు

సికింద్రాబాదు డిక్టేటర్లు

ప్రపంచంలో యెంతోమంది స్వతంత్రంగా నాయకులుగా ఏర్పడినవారిని వినంచూచినాము కానిమనయింటప్రక్కనే యేర్పడిన మతడిక్టేటర్లను (నియంతలను) మనంపూర్తిగా మరచేపోయినాం వీరుబాలికలపై విజయధ్వజ మెత్తినారు శాలికలపెండ్లిచేసితీరాలె అని ప్రచారంచేసేదానికివీర్పడ్డారు వీరిన్ని ఎవరుఎన్నుకొన్నారు వీరికి పెద్ద కంపెవరిచ్చినారు ఒకరు అధ్యక్షులు, ఒకరు కార్యదర్శి, కొందరుసభ్యులు ద్రవ్యం ఇచ్చే అమాయకులిస్తున్నారు, దాని లెక్కా డొక్కా అడిగేవారెవ్వరు? ప్రచారకులీదేశంలో దొరకినట్లుకావరాదు? ఇంగ్లీషువిద్యపుణ్యాన బ్రిటిషిండియాలో కొల్లలుగాదొరకుతారు- ఒక ఆరడజను మందిని దిగుమతిచేసుకొన్నారు పల్లెలపై దండయాత్రలు చేయించుచున్నారు సంతకాలసంతులు, డేరాలు, కమిషనులు ఏర్పాటుచేసినారు పల్లెలలోవారాడించేఆటపాడించేపాట! మోసానికే ఎక్కువగిరాకీ కలిగింది! శాసనసభవారు వారు పంపించే కట్టలుచూచి దంగైపోయివుంటారు సనాతనధర్మకిజై అని రహస్, సుబెదక్కున వస్త్రా వార్తలను యిప్పటికిన్ని ప్రచురిస్తున్నవి ఇదేంచిత్రం- అన్నిముసల్మానుపత్రికలే వారికి సహాయం- హిందూపత్రికల కేం తెగులువచ్చిందిరయ్యాఅను గోలుకొండ ముషీరెదక్కన్ పత్రికలకు సనాతనులపై అభిమానంకొంచెమైన ఉండరాదా? వీటినిసనాతనులెందుకు మనసారి తిట్టకూడదు! తిట్టతేఏంతప్పు సనాతన డిక్టేటర్లకు జై!!

విశ్వామిత్ర సృష్టి

ఈరాష్ట్రంలో సనాతనులు ౧కోటి ౨౦ లక్షల ౯వేల ౨౦మందిఉన్నారట! మొత్తంరాష్ట్రంలో హిందూముసల్మాన్ మొదలైన మందంతా కల్పి ౧కోట ౪౦లక్షలంటే సనాతనులుమాత్రమే ౧కోటి ౨౦ లక్షలచిల్లర యెట్లుఏర్పడిరి-సికింద్రాబాదుసనాతనుల ఆధునిక విజ్ఞానం ఇంతవరకున్నందుకు నవ్వవలెనో ఏడ్వవలెనో తెలియదు.

ఇటీవల ముషీరులో మాటుగా దీనిపై విమర్శలురాగా చల్లగా పయాంపత్రికలో ౧ కోటి కొదయ్యా ౧లక్షచిల్లరఅని సవరించుకొండిఅన్నారట! సరేఈసంఖ్యనేఒప్పుకొందాము అట్లయితేరాష్ట్రంలో నూటికి౯౦పాళ్లు సనాతనులే ఉన్నారుఅన్న ముస్లింఉర్దూపత్రికలవాదం నాశనం ఆయిపోయింది- ౧కోటి ౨౦ లక్షల హిందువులలో ఈలక్ష చిల్లర సనాతనులలెక్క ఏపాటి!

ఉల్లాసం ఊరికగుండనీయదట

ఆస్ట్రేలియాఖండంనుండి కొందరు తెల్లసోల్జర్లు బొంబాయిలోదిగినారు వారుఇండియాను రక్షించేదానికేవచ్చినారట అరక్షణయెట్లాటిదంటే వీధుల్లో ఆడువారినిపట్టుకుని తమతోకూడా యెగిరియెగిరి ఆడవలెనట. మరివిలుపడితే అదువారిని వారుముద్దుపెట్టుకుంటారు హోటళ్ళలో తెగతింటారు చక్కాలేచిపోతారు ఏమయ్యా నాపైకం అని హోటలువారడిగితే నాల్గుతన్నులిచ్చిపోతారు గుర్రంబండ్లో ముగ్గురేఎక్కవలెను కాని వారిచిత్తంవస్తే వారు ౧౦ మంది క్రిందమీద సైసువానిపక్కన యిరుక్కటంగా కూర్చొని "నడో" అంటారు గుర్రంచచ్చేదిబండివిరిగగి వారికికొట్టడు ఇట్టిదౌర్జన్యాలు మితిమీరిపోతే గాంధీగారికకూడా చెడ్డకోపం వచ్చింది, వారు ఆగ్రహోదగ్రులైయి గవర్నరేమిచేస్తున్నాడు మేయరెందుకు నోరుమూసుకున్నాడు జనలకేమ తెగులువచ్చింది పోలీసున్నారా పోయినారా? కాంగ్రెసువారేమైనారు మనపౌరుషం ఎందుకుచచ్చింది! అని ప్రశ్నమీద ప్రశ్న వేసినారు మేయరుగారికి కొంత తగిలింది గవర్నరుగారికి వ్రాసుకున్నారు గవర్నరుగారు చావుకబురు చల్లగా చెప్పినట్లు "అయ్యో" వారు ఎంత కొత్తగావచ్చినారు హిందూస్థానీలను రక్షించేదానికేకద వచ్చినారు కొంత ఉల్లాసంగా ఉన్నది ఆందుచేత గంతులు వేసినారులెండు అంతలోనే ఎంత ఎగిరింది ఆనేఆర్థంగా జవాబిచ్చినారు హిందూస్థానీలు గులాములేకారా! అమెరికాలో నీగ్రోలు తెల్లవారి స్త్రీలనుతాకితేచాలు ప్రజలేవారిచితికిలోనిచి చంపకాల్చి భస్మంచేసివేస్తున్నారు ఈఆచారాన్నే "కంచింగు" అనిఅంటున్నారు ఒక్క ఇంగ్లీషు స్త్రీకి కొన్నియెండ్లక్రిందట పఠానులు కొంచెపిట్టి ఎత్తుకొనిపోతే బ్రిటిషు సామ్రాజ్యమంతా తల్లక్రిందులైపోయింది బ్రిటిషుసైన్యాలన్నీ ఒక్కమారేకదలి ఆఫ్రిదీలకు వారిదేశము అంతా ధ్వంసమయ్యేఅన్నటుకనపడింది వారు ఆపిల్లగా ఆకన్యనవదలివేసి ప్రాణాలదక్కించుకున్నారు పాశ్చాత్యజాతులకు తమస్త్రీలంటే ఎంతఅభిమానం ఎంతగౌరవం మానినారా!

గోలకొండ డైరీ ప్రశంస

శ్రీ గోలకొండ పత్రికాసంపాదకులకు

గ్రంథప్రశంసగాని మరి ఏప్రశంసగాని, పేరు ప్రతిష్ఠలుగలవారి కలమునుండియే రావలయునన్నచో, గోలకొండడైరీని ప్రశంసింపఅర్హత నాకులేదు, నాప్రశంసకువిలువగూడనుండదు అట్లుగాకప్రశంసకు భావములేకారణములన్నచో, ఇట్టి ఆర్హతనాకు సంపూర్ణముగాగలదు

ఈప్రశంసన ఒకటిరెండుమాటలలో చెప్పవలెనన్న, "హైద్రాబాదురాష్ట్రమునగేమి"! యనుబయటివారిప్రశ్నకిడైరీ సమాధానమొసగుచున్నది ఇకరాష్ట్రీయములకు, అంతర్జాతీయ రాజకీయ చారిత్రిక, వైజ్ఞానికవిషయములు క్లుప్తముగాను, సుబోధముగను వ్రాయబడియుండుటచే ఈడైరీ HCS (హైద్రాబాదు సివిల్ సర్వీసు) పరీక్షకు వెళువారలకుగూడ చాలసహాయకారిగానుండునని చెప్పవచ్చును-అయితే, రైతుహక్కులు, వెట్టిచాకిరిమున్నగు రైతుప్రబోధకరములగు విషయములు మాత్రము స్వార్థపరులకు కష్టముగాదోపవచ్చును ఈడైరీలోఏదేనిలోపమున్న ఇదయొకటే కాబోలు!

డైరీ ప్రతిపేజీపైన, ఒకగీటు (LINE) లో వీలగునట్లు జాతీయ (నాయకుల) సూక్తులు, సూత్రములువ్రాసినమరింత బాగుండెడిదేమో

"జ్ఞాపకముంచుకొనదగిన విషయములు" క్రింద తమపేరు-ఉద్యోగము-ఇంటినంబరు-బీమాపట్టాలనంబర్లు-కాలుకొలత-కొన్నిముఖ్యమైన టెలిఫోనునంబర్లు మున్నగునవివ్రాసికొనవలయునని ముఖ్యముగా పల్లెటూరివారలకు తెలియునాయని అనుమానము-ఈఅంశములను వచ్చేసంవత్సరపు డైరీలో అచ్చొత్తించి బాగి వ్రాసలహా

ఇట్లు,

కే రా.

ఎ. ష. వ. నిజాం స్టేటు రైల్వే

టెండరులు కావలెను

ముఖేడ్-ఆదిలాబాదు రైల్వే 5,6మరియు7 సెక్షనులలో మిగిలియున్న పని పూర్తిచేయుట

అంచనా సుమారు 2 1/2 లక్షల విలువగలది 15 నవంబరు 1940 సోమవారము మధ్యాహ్నము 1 గంటలోగా నైజాం స్టేటు రైల్వే చీఫ్ ఇంజనీరు గారికి టెండర్లు చేరవలెను, టెండరుఫారములు రు 8-0 చెల్లించినచో సికింద్రాబాదు చీఫ్ ఇంజనీరు ఆఫీసులో దొరకును

నైజాంస్టేట్ రైల్వే రిజిస్టర్డు కంట్రాక్టర్లు మరియు ... కంట్రాక్టర్లుమాత్రమే టెండర్లుపంపవచ్చును

టెండరుషరతులు, సెక్యూరిటీ మొత్తముల వివరములు, సికింద్రాబాదులో ఎ. ష. వ. నిజాంస్టేట్ రైల్వే ఆఫీసులలోను, హైద్రాబాదులోను, ... లోను ఎ. ష. వ. ... చూడవచ్చును

(సం) సయ్యద్ అలీ
చీఫ్ ఇంజనీరు

2, వాకర్ టౌన్ సికింద్రాబాదు
16 అక్టోబరు 1940

అమాయకులగు బాలురను కష్టములనుండి రక్షించుటకు తల్లుల ప్రథమకర్తవ్యము

పిల్లల ఆరోగ్యాభిలాషులకు

ఇన్ఫాంటోన్ను జ్ఞప్తియందుంచుకొనుడు
దేశమునందు సుప్రసిద్ధమైన ప్రయోజనకారి
సీసా 1కి 15 అణాలు   ప్రతిచోట దొరకును

ఇన్ఫాంటోన్
మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ, హైద్రాబాదు-దక్కన్
Khonà Sons

పటుత్వము తగ్గినపుడు

బక్ఫాస్టు టానిక్ వైన్
పుచ్చుకొనుడు

జబ్బుపడినతరువాత మీ నరములన్నియు అలసిపోయి మిగుల బలహీనత తప్పక కలుగును ఈపరిస్థితినుండి తప్పించుకొని శక్తివంతులగుటకు, ఇంగ్లండులో బక్ఫాస్టు ఆశ్రమములోని సన్యాసులు తయారుచేసిన బక్ఫాస్టు టానిక్ వైన్ పుచ్చుకొనుడు దానిశక్తిపోషకత్వము మీకువెంటనే గుణమిచ్చును ఒక్కొక్కగ్లాసు ... పోయినశక్తిని తిరిగి నింపుకొనుచున్నారన్నమాటే

BUCKFAST TONIC WINE

MADE BY THE MONKS OF BUCKFAST ABBEY ENGLAND

సోల్ ఏజంట్లు —
ప్యారీ అండ్ కో లిమిటెడ్ మద్రాసు, శికింద్రాబాదు

ఆరోగ్య, సౌందర్యములకు, దీపావళిపండుగ సందర్భమునకు

కేశవర్ధక ఏనస్పతినుండి తయారుచేసిన

సుగంధ కాంచన తైలము

యీతైలము నుపయోగించుటచే వెండ్రుకలూడిపోవుటనాపి, మెదడునకు చలువగలిగించి, పట్టుకుచ్చువలె నిగనిగలాడు కురులను పెంచును స్త్రీలకు కృత్రిమ కేశములను ధరించు అవసరము తప్పిపోవును- పరీక్షించి చూడండి!

హెడ్డాఫీసు —హరిపంత్ ఎస్ లేకర్ దవాఖానా
194 సుల్తాన్ బజారు, మార్కెట్టు ... హైదరాబాదు-దక్కన్
బ్రాంచీలు —గుజరాత్ జనరల్ స్టోర్, జుమ్మామసీదుయెదుట శికింద్రాబాదు

దేశపరిశ్రమాభివృద్ధిచే దేశసౌభాగ్యము

ఖాదీపరిశ్రమ చాలముఖ్యమైనదని గాంధిమహాత్ముడుకూడ ... ఎక్కువ ప్రాముఖ్యతయిచ్చినాడు

యీపరిశ్రమను ప్రోత్సహించేబాధ్యతమీది

దీపావళికొరకై ధరలు ప్రత్యేకముగా తగ్గింపుచేసినాము- అప్టుడేట్ ఫ్యాషన్ టంగు, ప్రింగ్ బట్టలు, చీరెలు, ధోవతులు, ఉన్నికంబళీలు దొరుకును,

హైదరాబాద్ ఖాదీస్టోర్
జి రఘునాధ్ ... బ్యాంకు ఎదుట-
ఆబిడ్ రోడు - హైదరాబాదు

నూతన రకములబట్టలు కావలెనా? రండి!
ధర భేదమున్నచో వాపసు తీసుకొనబడును

కైలాస వెంకన్నగారి కంపెనీ
కింగ్స్ వే, సికింద్రాబాదు.

వెలుతురు వ్యవస్థ లోపము

ఇండ్లపన్ను వసూలు కాఠిన్యము

తలుపుచెక్కలుపోయినా
వెలుతురుపోయెను

(జ. వి.)

కోడంగల్లి, ఆజూరు ౯

ప్లేగు హడావుడి

చుట్టుపట్టు గ్రామాలయందు ప్లేగు వ్యాపించుటచే సుమారు రెండుమాసములక్రింద యిచ్చట కొందరు గ్రామమువదలినవెనకనే హడావుడి కాలించి గ్రామముగూడ వదలిరి. కాని భగవదనుగ్రహమువలన హడావుడి ఉపశమించి శాంతి యేర్పడినది.

పంటలు

ఈసంవత్సరము వర్షములు బాగుగా కురిసినందున వరిపంటలు బాగుగ ఫలించే ఆశలుండెను. కాని ప్రస్తావపంటలు చెడిపోయినవి. రబ్బీపంటలుగూడ సక్రమముగ పండే అవకాశములు కనపడవు.

బాలికాపాఠశాల

ఇచ్చట బాలికల విద్యాభ్యాసముకొరకు రెండుపాఠశాలలు గలవు. ఒకటి ఉర్దుప్రాథమిక పాఠశాల రెండవది తెలుగుసహాయక బాలికా పాఠశాల ఉర్దులో నల్గురు పంతులమ్మలుగలరు తెలుగులో ఒకపంతులమ్మయేగలరు. ఇక్కడ మహమ్మదీయులకంటె హిందువుల జనసంఖ్య ఎక్కువగలదు. ఉర్దులో ఉర్దు విద్యాభ్యాసము ఒకటేజరుగును. తెనుగుఏర్పాటులేదు. తెలుగుబడిలో సామాన్యవిద్య గరపబడును, పైవిషయములనుబట్టి తెలుగును ప్రాథమిక బడిగాసైన చేయవలయును లేదా ఉర్దులో ఆంధ్రపంతులమ్మలను ఎక్కువచేయుటయో లేక ఇప్పుడుండు పంతులమ్మల స్థానమందు తెలుగువచ్చినవారి నేర్పాటు చేసి ప్రాథమికతరగతివరకు తెలుగువిద్య గరపు నేర్పాటుగావింపవలయును. స్థానిక మాధ్యమిక పాఠశాలయందు బాలురకొరకట్టి యేర్పాటు గలదు. విద్యాశాఖవారు మిడిలుతరకు బాలికల మాతృభాషయందే విద్యగఱపు నేర్పాట్లు చేయబడునని ప్రకటించియున్నారు. గాని ఇంతవరకు ఆచరణ గానరాదు.

ఇండ్లపన్ను

ఇచ్చట సుమారు పదిసంవత్సరములనుండి ఇంటిపన్ను వెలుతురుపన్ను వసూలుచేయబడుచున్నది. ౮-౯ సంవత్సరములకు పూర్వము ఈపన్ను హెచ్చింపబడి రూపాయికి రూపాయిన్నరగా చేయబడెను రెండువందల మూల్యముగల యిండ్లను పూర్తిగా మాఫీయిచ్చిరి ౧౩౪౦ ఫ, సంవత్సరపు జనపరిగణనలో మొజలవాండ్లనుజేర్చి జనసంఖ్యను హెచ్చు అనగా ౬౦౦౦ చేసి ఇచ్చట ఇంటిపన్ను వెలుతురుపన్ను విధించిరి. కాని వాస్తవముగ చూచినట్లయితే ఇచ్చటి జనసంఖ్య ౫౦౦౦ కంటె ఎక్కువలేదు! ఈపన్ను పూర్వులో సగముకంటె ఎక్కువ వీధులు తెరువులుగలవు. ఈగ్రామ మేమియు వ్యాపారబస్తీగాదు. అందువల్లను ప్రస్తుత ఆర్థికస్థితివల్లను పన్ను చాలమందికి భరింపరానిదైయున్నది, ఈకారణముచేతనే ౧౩౪౯ ఫసలీపన్ను పూర్తిగవసూలుకాలేదు కొందరి చరాస్తులవల్లను కొందరి ఇంటి తలుపుచెక్కలను వేలముచేసి పన్నువసూలుచేయబడినది. తలుపుచెక్కలను పంచనామా చేయకయే తీసుకొనివెళ్లిరి. ఇంతకఠినముతో పన్ను వసూలుచేయబడుచున్నను వెలుతురువ్యవస్థ మాత్రము సరిగాచేయుటలేదు. అనేక వీధులు దీపములులేక అంధకారమయమైయున్నవి

స్థానిక కేశవగ్రంథాలయపక్షమున మొదటి ఆజూరునాడు కేశవమందిరమందు శ్రీమాన్ లోకుర్తి రాఘవేంద్రాచార్యుల అధ్యక్షతక్రింద ఒక సభ సమావేశమయ్యెను శ్రీ నందగాను దత్తాత్రేయరావు శ్రీయుత సంగిబ్యాగస్త శ్రీ రామభీమ రెడ్డి గుండప్ప గార్లుపన్యసించిరి.

విద్యార్థుల పరీక్షలు

విజయదశమి సందర్భమున ఇచ్చటి విద్యార్థుల పరీక్షార్థము పేరోకసభ శ్రీకేశవ గ్రంథాలయ పక్షమున శ్రీకేశవమందిరమందు శ్రీయుత సుందర రాజా డాక్టరు ఆధ్యక్షతన సమావేశమాయెను రెండుతరగతులయందు బాలబాలికలు పరీక్షించబడిరి మొదటితరగతి, అనగా ౧౫ సంవత్సరములకంటె తక్కువ వయస్సుగలవారు [illegible] బాలురు పాల్గొనిరి మొదటితరగతిలో [illegible] రెండవతరగతిలో [illegible] గతి బహుమానము [illegible] రెడ్డి పల్లెబండ [illegible] ష్ణు పొందిరి. రెండవతరగతి అనగా ౧౫ నుండి ౨౦సంవత్సరముల వయస్సుగల విద్యార్థుల [illegible]

దసరాపండుగ-హిందువులు

ఐకమత్యోద్ధరణకై సూచన

హిందువులపండుగలన్నింటిలో దసరాపండుగ పెద్దది. ప్రాముఖ్యతవహించినట్టిది-ఈనాడు వర్గవిభాగములేకుండ హిందువులందరు అభ్యంగనస్నానాదులొనర్చి, నూతనవస్త్రములుధరించి మిఠాయిలంపకమునుగావించుటయు, శమీవృక్షపూజగావించుటయు, పరస్పరముశమీపత్రమునిచ్చికొని ప్రేమభావముగనడచుకొనుటయు వాడుకగా యున్నది. ఈపూర్వాచారమువలన యేర్పడియుండినను పరస్పరముయొక్క మైత్యము, సంఘీభావము గానరాకున్నది ఇదెక్కడుంగడుకొననీయము. పవిత్రమనిపలంపబడుయీపండుగనాడైనను స్వార్థము, ఈర్ష్య మొదలగువాటికి మాత్రమవకాశములేని యీపూజాదులందైనను హిందువులంతరేకభిప్రాయులై, ఏకముగానపుడు, దేశాభివృద్ధికి ముఖ్యములైన, ఆర్థిక, రాజకీయములందెప్పుడేకమై, ఏకాభిప్రాయముగలవారై పనిచేయుదురో తెలియదు. ఈవిషయమునపట్టణములకంటె పల్లెటూళ్లు మరీ అధ్వాన్నములుగనున్నవి. ఐకమత్యమన కోటపట్టయివెలసిన గ్రామములనేకము కదనరంగములై నానావిధ భిన్నత్వములకు నిలయములై పోయినవి.

గనత నరకాసుర వధ పట్టములోని పద్యములలో అడిగినదానిని కంఠపాఠము చెప్పచెప్పుట, వీరియందు ముగ్గురు విద్యార్థులే పాల్గొనిరి, వీరును గురువును ప్రథమ ద్వితీయ తృతీయులుగా ఉత్తీర్ణులైరి.

ఉత్తీర్ణులైన విద్యార్థులను వివిధదిక్కులనుండికొన్ని ప్రశ్నలడిగి అధ్యక్షులవారు తమ సంతోషమును, గానములనిమ్న ప్రకటనజేసిరి. మరియు బాలికలకు మిఠాయికొరకు ఒక్కరూపాయి ప్రసాదించిరి. బహుమానప్రదానము జరిగినతర్వాత దత్తాత్రేయరావును శ్రీయుత లోకుర్తి రాఘవేంద్రాచార్యులును ఆంధ్రభాషా ప్రాశస్త్యమునుగురించి ఉపన్యసించిరి శ్రీదత్తాత్రేయరావు గారు విద్యార్థులను గురించి చెప్పుచు ప్రభుత్వమువారి పాఠశాలయందు ఆంధ్రభాషకుతగిన స్థానమివ్వకపోయినను ఆంధ్రవిద్యార్థులితమ స్వంతప్రయత్నములచే ఆంధ్రభాష నభ్యసించి ఆంధ్రసరస్వతిని సేవింపవలెననియు ఇతరభాషలు నేర్చినయెడల బాధలేదుగాని మాతృభాష మాత్రము విడువబడుట విలువలేదనియు కనిపడలిన తల్లివిడవలేనట్లనియు బోధించిరి

హో, తే, గ్రామములు మరుభూమిక్షేత్రముల రూపము దాల్చి, పల్లెవాసులను పట్టి పీడించినవి. ఒకప్పుడు సాహుకారులొక పార్టి, పనుగుపబ్బులలోనైనా, యొక్కడ లేనిమానపరాభవములయ్యును, నా పెక్కువయునిన నా పెక్కువయునను, అంతరేక పైపూజాపునస్కారములతో సత్కాల క్షేపము చేయవలసిన యారోజులను వైషమ్యములతోను, తింటాలతోను, హింసాదిపాతకకృత్యములతోను విల్లిబుచ్చుదురు. శకపట్టణములస్థితియింతే యీ అనేకవిధము పట్టణములయందు నవసంఖ్యయెక్కువ నానావిధమతములవారు, నానావిధ నిశ్చస్తులవాండ్లుందురు. ఒకరియభిప్రాయమొకరికినచ్చదు, వీరికొక నాయకుడుగాని, మార్గదర్శిగాని యుండడు, అందరునాయకులే, అందరులీడర్లే ఇట్టిస్థితియందేకాభిప్రాయమెట్లు కలుగును- ఫలితాంశమేమన, పల్లెలయందేమి పట్టణములయందేమి ఐకమత్యము, ఏకాభిప్రాయము, సంఘీభావము శూన్యమైయున్నది. అంగిడిలో అన్నియున్నవి గాని యదృష్టములేకయున్నది? అనునట్లియు వ్యవహరించిన విజయ దశమి యందైనను, మిఠాయి లాభములోనెన్నవిరతిలేనంత, దుర్వ్యసనముల దుర్భావములనువిడనాడి, వైషమ్యములను కట్టిపెట్టి పవిత్రాదర్శములతో, ప్రేమపూరిత హృదయములతో, అందరేకమై, ఏకాభిప్రాయులై, భగవద్భక్తులవారై, వైభవముతో, ఉత్సవములతో, ఊరేగింపుతో, ఒకేచోటికివెళ్లి శమీపూజగావించిన మన మనస్సులకెంతయాహ్లాదముగనుండునో, మాదువారికి అన్యులమనస్సులయందు చెట్టి ప్రభావము పరిణామముగానో యాలోచింపుడు. తత్వాధారములయందైనను మనమందరమేకమైయున్న మనలోని అవర్ణవ్యవస్థ, వృత్తిసాంకర్యము, వర్గసాంకర్యములచేతను వైషమ్యములనూ పుమాపి, పరస్పరము పేరుసంఘభావమెక్కువచేసి, మన నాభ్యుదయమునకేర్పరుపబడినదని యు, యభివృద్ధినిరోధకముగాదనియు మనయందుగూడ సర్వసమత్వము, సోదరభావము యితరమతస్థులకంటెనెక్కువకలదనియు ప్రపంచమునకు చాటినవారగుదుము గానకొహిందూ మహాశయులారా! మీరిదినము మతవైషమ్యములను కట్టిపెట్టి, యితర మనస్పర్థలనుమాని, స్వార్థమునువిడనాడి, యుచ్చనీచభావములకు దాసులుగాక, అందరేకమై. గొప్పయూరేగింపుతోవెళ్లి శమీపూజగా

మింటు ఉద్యోగుల సంఘ

కార్యనిర్వాహక సభ్యులకు ఆజ్ఞ

(ఒకమిత్రుడు)

సికింద్రాబాదు (దక్కను) అక్టోబరు ౧౭

మింటు మాస్టర్ మిస్టర్ అరంస్ట్రెంగ్ గారు నిజాం ప్రభుత్వమువారి మింటులోను, స్టాంపుశాఖలోను ఉద్యోగులైన కార్మికసంఘముయొక్క కార్యవర్గమునంతయు తాత్కాలికముగ పనినుండి తొలగించినట్లు నిన్న ఆజ్ఞలనుజారీచేసినారు ఈవర్గములో ౧౫ మంది ఉద్యోగులుండిరి ప్రభుత్వోద్యోగులకు నియమములలో అంతరింపకముందుగా ప్రభుత్వమునుండి అనుమతిపొందక ఏసంఘము నగాని స్థాపించరాదని యున్నది. అనుమతిసంపాదించకయే అనేకమాసాలనుండే ఈసంఘము స్థాపితమైనను, మింటుమాస్టరుగారి ఆజ్ఞయివ్వగా సంఘము రద్దుచేయలేదని ఆక్షేపణ మైయున్నది. కానిఉద్యోగులుశాంతముగానున్నారు తమన్యాయమునైనపనులను ఇదివరలోవలెనే జరుపుటకు దృఢనిశ్చయులైయున్నారు. ఇక్కడి కార్మిక సంఘములన్నియు మింటు మాస్టరు గారి ఈచర్యనుజూచి ఆందోళనజెందుచు, ఈచర్య హైదరాబాదులో కార్మికసంఘటనోద్యమమును అణచివేయుటకై ఇదికొనసాగెనని ఆశిలంకించిన చర్యయనితలచుచున్నారు

వింపుడు, మీమీ గ్రామములలో విల్లగచిన్నగ పొట్టిలు శమీపూజకొరకు వెళ్లునాచారమున్న, అట్టిస్థానములలో తొలగించుటకుప్రయత్నింపుడు జంతుహింస, త్రాగుడు మొదలగు దురభ్యాసములనుమాన్పి పాత్రులైనవై భగవద్భక్తి కలిగింప పాటుపడుడు.

ఇట్లు,
కోడంగల్లి. నందిగామ
౭-౧౦-౧౯౪౦ దత్తాత్రేయరావు-

(దీనిని దసరావలనంతరం వ్రాసిపంపినారు అయినను సూచినవిషయముకొరకు ముందుకైనా పనికివచ్చునని ప్రకటింపబడుచున్నది)

(గో. ప. సం,)

నరసింగలాల్ నారాయణజీ
అత్తరు వ్యాపారులు.
ఉస్మాన్ బజారు హైదరాబాదు.
మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరు తైలములు అగరుబత్తీలు, సంపెంగపూవు, చాయ డబ్బీలు, జర్దా మొదలగునవి అమ్మబడును .

గాంధీమహాత్ముని జన్మదినోత్సవము

మిర్యాలగూడెం, అక్టోబరు ౧౨

(ఒ. మి)

౧౨-౧౦-౧౯౪౦ తేదీ సాయంత్రం ౭ గం॥లకు మహాత్మాగాంధిగారి జన్మదినోత్సవ సందర్భమున వైశ్యయువజనసంఘ యాధ్వర్యమున మాతాలాకోట ఆంధ్రజనస్థాయిసంఘ పద్యమూలను మ॥ రా॥ శ్రీ కె. రామకృష్ణయ్య హైకోర్టువకీలు గారి భవనమున మ॥ చిల్లం వెంకట లింగయ్య గారిఅధ్యక్షతతో సమావేశ మైనది. పలువురు ప్రవక్తలు గాంధీజీ బోధనలను ప్రసంగించిరి. వైశ్యయువజనసంఘ కార్యదర్శి డాక్టరు మాదేమళ్ళ వెంకటేశ్వరగుప్తా గారి అంత్యోపన్యాసముతో రాత్రి ౧౦ గంటలకు జయజయధ్వానములతో సభముగిసెను. సభకు స్థానికులు పరిసర గ్రామములనుండి ౫౦౦పై గా వచ్చిరి. మరునటిదినమున పుమారు హరిజనులు బీదలకు ౨౦౦౦ మందికి అన్నదానము జరిగెను హరిజనబాలురకు గాంధీటోపీ, పంచిపెట్టబడెను.

స్థాపితము 1925
దసరాకొరకై క్రొత్తసాకు
వివిధరకములైన క్రొత్తటోపీలు దసరాకొరకై తెప్పించబడినవి, చెష్టర్, ఫర్, మక్మల్, గుండ్రాల్, లెదర్ ఫర్, జరీకష్మీరీ మొదలైనటోపీలు అనుభవమైనవారిచే తయారు చేయించబడినవి. ఒకసారి మా దుకాణమునకు వచ్చిచూచిన మీకే తెలియును.
వెల చాలా సరసము.
యన్. నరసిములు,
కే. రాజయ్యా.
క్యాపు, అండ్ జనరల్ మర్చంటు,
సుల్తాను బజారు, హైదరాబాదు-)దక్కన్).

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ
(లిమిటెడ్)
హెడ్ ఆఫీసు:-మచిలీపట్నము

అత్యల్పముగు రేట్లతో అత్యధికమయిన హామీనిచ్చునది "ఆంధ్ర" సంస్థ ఆర్థికములంకరించిన గ్రహాశ్వయంకాగ [illegible]
తగుసాలిదినాదాయం కలవారికేకాదు సమస్తవిధములు బీమాచేయుటకు అంగుబాటులోనున్నది ఆంధ్రభీమాసంస్థనే.

మా యభివృద్ధిని గాంచుడు.

సంవత్సరము		క్రొత్త వ్యాపారం.	ప్రమియం రాబడి.	నిధి.
1927	...	రూ. 6,32,500	రూ. 44,330	రూ. 29,000
1930	..	,, 13,73,500	,, 1,93,000	,, 2,15,000
1933	.	,, 19,42,000	,, 2,98,000	,, 7,16,000
1935	..	,, 27,10,000	,, 4,60,900	,, 11,57,000
1939	...	,, 35,29,000	,, 8,06,500	,, 26,30,000

రూ. 14 లక్షలు సర్కారువారియొద్దను, వారంగీకరించిన సెక్యూరిటీలలోను ఉంచబడినవి. అమలులోనున్న వ్యాపారం రూ. 1,60,00,000 ముగువమాచేయుటయేగాక, మీయంగుమిత్రులచే మాయభివృద్ధికి చేయుంపుడు.
ఉత్సాహవంతులగు ఏజంట్లు నిజాంరాష్ట్రమునందంతటను కావలెను.
వివరములకు వెంటనే క్రిందివారికి వ్రాయుడు.

గాడేపల్లి జగన్నాథం,
చీఫ్ ఏజంటు
కింగ్స్ వే, సికింద్రాబాదు.

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర ఆశ్వీయుజ బ॥ ౫

సోమవారము

బిచ్చము ముచ్చట

భారత దేశములో భిక్షావృత్తి వంటి సుఖసంపాదక, సులభ పరిశ్రమ మరొకటి లేదేమో? మంచివయసులోనున్నవారు, బలాఢ్యులు, ఆరోగ్య వంతులు, బిచ్చ మెత్తుకొను వారిలో సగమునకుగా నున్నారు మతాలుకూడా యీవృత్తికి తోడ్పడు చున్నవి నేను ఉత్తమ కులుడను, మహారాజా! ఇది మాకుల వృత్తి సామీ! నేనుఫకీరును, నేనుగోసా యిని నాథుడను, అనిబిచ్చమడిగేశాఖ బిచ్చగాండ్రలోనున్నత స్థానము వహిం చుచున్నది. ఇటువంటిబిచ్చగాండ్రను మనము కసరినను తిట్టినను పోకుంటే తుదకేకో రొట్టెముక్క పడవేసి పంపింతుము. కాని పైపవిత్ర బిక్షుకులకుమాత్రము మనము నమస్కారాలుపెట్టినలాములుకొట్టి, పాద పూజలుచేసి, కల్పిత్తాలంది «సత్కారాలు, "సద్భావర్తి" మున్నగు "సేవలు" చేయు కొందుము బిచ్చము పెట్టితే పుణ్యం పెట్టకుంటే పాపం బిచ్చము పెట్టెవాడు ఉదారుడు పెట్టనివాడు లోభి అనే భావాలు మనలో బాగా నాటుకొన్నవి ఇట్టి సమస్య సామాన్యంగా పరిష్కారం కాదు పైగా ఈకాలంలో హిందూ ముస్లిం వాతావరణము పూర్తిగా చెడి పోయినది ఏది చేయబోయినను అందు సాంప్రదాయక వాసనయేబయలు దేరును ఈ సమస్యా పరిష్కారములో మతకుహ పాతంపమాత్రమునూ లేదనునట్లుగా ఆచ రించుటకుట కష్టమైపోయినది.

రెండువారాలక్రిందట హైదరాబాదు నగరంలో గౌరవనీయులగు సయ్యదు అబ్దుల్ కరీముమంత్రిగారు ఈవిషయములో నొకసభచేసి అందుతమ అభిప్రాయమును ప్రకటించిరి "బిక్షుకుల సమస్యను పరి ష్కరించుట ప్రభుత్వముయొక్క మొట్ట మొదటిపనియైయున్నది హైదరాబాదు లోఇతర మండలాలకన్న ఎక్కువగా బిచ్చగాండ్రున్నారు ఈరంజాను నెలలో ఈవిషయమున కొన్ని ఏర్పాట్లు చేయు చున్నాను" అని ఈమంత్రిగారు సెలవి చ్చిరి. ఇది చాలా మంచిపని మంత్రి గారికిందునవిజయాన్ని కోరుచున్నాము

ఇదేసభలో [illegible] ప్రభుత్వోద్యోగులు నాయకులును, తమతమఅభిప్రాయాలను ప్రకటించిరి. నవాబు నాదిర్ యారుజంగు [illegible] రెండు సూచనలు చేసిరి బిక్షాలయాలను [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] సంపాదకులసమస్యలలో ఆరి తేరినవారు బిచ్చము [illegible] వచ్చినన్ని సంపాదకీయాలు పత్రిక లలో రాలేదు వచ్చును అయినను [illegible] భావాలేమో యీ సభలో [illegible] గోవిందుల [illegible] తెలుపలేదు

నవాబు [illegible] బహద్దరు గారు [illegible] చేయవలె నని సెలవిచ్చిరి మరొకరు బిచ్చగాండ్ర నాభ్యాసాలు [illegible] చేయవలెనన్నారు

అందరికన్న మేలైన ఉపన్యాసము డాక్టర్ జయ సూర్య నాయుడు గారిది. వారిట్లన్నారు "భారత దేశం బిచ్చ గాండ్రప్రదేశమనిఒకఇంగ్లీషువాడన్నాడు నిజముగా మనదేశము దరిద్ర దేశము అందుచేత భిక్షావృత్తిని నిర్మూలించుట కష్టం భారతదేశంలో సుమారు ౬౦ లక్షల బిచ్చగాండ్రున్నారు"

ఎవరికితోచినట్లు వారభిప్రాయ మిచ్చి నారు మేమున్నూ మాకు తోచినట్టి రెండభిప్రాయములు తెలుపుకొనుచు న్నాము

ఈదేశం దరిద్రదేశం ౭౦లక్షల జను లకు ఉగాది పండుగనాడుకూడా రెండు పూటలఅన్నము దొరకదని సంవత్సరక్రిం దట నేఒకపాశ్చాత్యఆర్థశాస్త్రవేత్త అం చనా వేసెను. ఇప్పుడీసంఖ్య పెరిగి ఉం టుం మనదేశంలో ప్రతివస్తువుమతంతో ముడిపడింది మతంపేర మనం దరిద్రు లముకూడా అగుచున్నాము మతంపేరు చెప్పుకొని, కులంపేరుచెప్పుకొని, కపట వేషాలువేసుకొని, తెల్లవారేవరకుభవతి భిక్షాందేహిఅనేవారినుండి మొదలుకొని ఎంగిలికూడు తిరిపమెత్తి తినువారివరకును మతమేఆధార పడుచున్నది వికలాంగు లకు బిచ్చమెత్తుకొను అధికారమున్నది మతంపేరబిచ్చమెత్తుకొను వారిసేమియు చేయజాలము ఇచ్చటనే సంఘములో ప్రచండమగుమార్పులు కావలెను దానికై ప్రజాసేవకులు ప్రత్యేక శ్రద్ధవహించ వలెను ఈబూటకాన్ని బయటపడవేసే అందుకై కరపత్రాలనులఘుపుస్తకాలను విరివిగా వ్రాసిప్రచారం చేయవలెను

ఇకదార్ఢ్యముకలిగి ఆరోగ్యవంతులై ఎయు పరిపాకములోనున్న వారికై [illegible] దరకాసనంచేయవలెను అట్టివారుబిచ్చ మెత్తినవారిని జెయిలులోవేసి అచ్చట పనిచేయించి తిండిపెట్టవలెను వికలాం గులను నిర్బంధముగా ప్రభుత్వ శరణాల యాలలోనుంచవలెను అంటువ్యాధులు ఇతరరోగాలుగల బిచ్చగాండ్రను ప్రత్యే కముగా చికిత్సాలయాలలో పడవేయ వలెను కూలినాలిదొరకదనిచెప్పువారికి పనులుకల్పించవలెను ఇవి ప్రభుత్వం చేయగలిగే పనులు చేయవచ్చును అయితే దీనికికొన్ని లక్షలద్రవ్యం ఎక్కు వఖర్చుఅగును, దీనికొరకు ఉపాయంకలదు మదరాసురాష్ట్రములో వలె "దేవా దాయము"(Religious Endowment) శాసనంచేసి సర్కారు సహాయం పొందు దేవాలయములు మసీదులు మున్నగు వాని నుండి [illegible] ఆదాయంలో కొంత [illegible] [illegible] వినియోగించవచ్చును

దిక్కులేని దానం

అన్నామలై [illegible] గారు [illegible] లక్షలిచ్చి [illegible] [illegible] ఒక [illegible] [illegible] [illegible] [illegible] నశింపజేసిమున్నవి [illegible]

ఇంతలో నంతమార్పా?

ఖద్దరు ప్రదర్శన ప్రారంభోత్సవము

గత సంవత్సరము గాంధీజయంతి జరిపితిమి ఈ సంవత్సరము జరుపుచున్నాము గతసంవత్సరము ఆంధ్రయువక బృందము శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డిగారింటసభనేర్పాటుచేసి నాయకుల కాహ్వానముపంపిరి

ఆసభలో శ్రీయుత రావడ సత్యనారాయణ గారు గాంధీజీవితముగూర్చి చక్కనిఉపన్యాస ముచేసిరి ప్రతాపరెడ్డిగారిని ఉపన్యసించవలసిన దనిఅధ్యక్షులు, సభికులు కోరిరిగాని, ఏలనో వారు విరబిగిసి ససేమిరాయనిపట్టుబట్టి నిరాకరించిరి ఆసభలోస్టేటుకాంగ్రెసుపక్షమున సత్యాగ్రహ ముగావించి కారాగార నివాసమొనర్చివచ్చినట్టియు, ప్రస్తుతము ఖద్దరుప్రచారసంఘమునకు కార్యదర్శిగాను న్నట్టియు శ్రీరామకృష్ణధూత్ గారు కూడఉపన్యసించిరి

ఉపన్యాసించుటకు లేచిలేవడముతోనే ఖద్దరు ధరించని రావాడ సత్యనారాయణగారిక సభలో నుపన్యసించుహక్కులేదనధోరణిలో సత్యనా రాయణగారిని వారితోఆంధ్రులంగరిని హేళన చెసి ఆంధ్రుడు నాగరుడుటలేదని, కార్యకలాపు లుగరని తీర్పుచేయుటకు వెనుకాడలేదు నింగు నసహించజాలక కాబోలు ప్రతాపరెడ్డిగారు [illegible] [illegible] ఆంధ్రులలో కార్యోత్సాహము పురికొల్పకలచి సదుద్దేశ్యముతో తీవ్రవిమర్శన గావించియుండుననితలంచి అనాడునాంబోట్లు మాతృత్రక పూరకుంటిమి

ఈసంవత్సరము గాంధిజయంతి ఆరామకృష్ణ ధూత గారి ఆధ్వర్యముక్రింద నే జరుపబడుచున్నది [illegible] ఖద్దరుప్రదర్శనము ప్రతాపగిరి దివ్య భవనములో జరుగుననియు, రావలసినదనియు నాకాహ్వానము పసగా వెళ్ళితిని

నేను సభకువెళ్ళునప్పటికి ఒకగుమిలబడి మున్యక్షించుచుండిరి వారెవరు ఖద్దరుధరించియుండరని వారివేషభాషలబట్టిచె ప్పవచ్చును నూలెట్టివైన మనరాష్ట్రములో నే నివసించుననియు ఆకంతయుఖద్దరుక్రింద నేస్వీక రించవలసియుండుననియుచెప్పి, గాంధిగారి ఖద్ద రుద్యమమునకె గొడ్డలిపెట్టుపెట్టిరి. ఇయ్యదిఖద్ద రుప్రదర్శనప్రారంభోత్సవసభకాదేమో పొరబడి మరొక సభలో కూర్చొనలేదుగదా! యనినాలో నాకుసందేహముకలిగికళ్ళుతుడుచుకొని మరలచూ చితిని ఉపన్యాసకునకద్దనే ఆతనినయముతో ఆ మంగళమనుపన్యసించుచున్న రామకృష్ణధూతుగారు కొన్పించుటచే ఖద్దరుసభయేయని నిశ్చయించుకొని యింతలోనింతమార్పు ధూతుగారిలో కలుగుటకు కారణమేమయుండునని నాలోనాకాశ్చర్యము కలిగి సందేహనివారణకై పత్రికాముఖమువారిని ప్రశ్నించదలచి ఈలేఖవ్రాయుచున్నాను

గతసంవత్సరము ఆంధ్రయువకులసభలో ఆంధ్రులదూషించినది కేవలము ఆంధ్రులయందుగల నిర్లక్ష్యభావప్రేరణచే తనేగాని [illegible], ఈనాడు ఖద్దరుగారిని ఉపన్యాసం చేయించుటకు గతసంవత్సరఆంధ్రనిరసనతో ఎట్లుపొసగునో పత్రికాముఖమున తెల్పుతూసందేహనివారణ గావించగోరెదను

"సంశయు"

లక్షరీస్కే వారిపేర స్త్రీల విద్యాలయము నడుచుచున్నది కానీ ౨౦ లక్షలిచ్చిన మనఆంధ్రమహాదాత పేరేగీ ఎక్కడా కనబడదు! నాగపూరు విద్యాపీఠమట! అమాంతంగా ౨౦లక్షల రూపాయలను [illegible] ఆంధ్రశాస్త్రజ్ఞులైన [illegible] నారాయణగారి నుండి గ్రహించెనట'' కానివారి పేరుమాత్రము మచ్చుకైనా రాదు అయితే ఏటేట విద్యా పీఠంవారు శ్రాద్ధమునాదొక సభ చేయుచుందురు వారిని మెచ్చుకొందురు అంతే! మన రాష్ట్రములో మన సోదరుని పేరెందరికి తెలియును? వారియాదా ర్యాలనుఎంతమందివిన్నారు?ఇంచుమించు శూన్యం గతవారం వారి శ్రాద్ధదినం జరిగినది మనం కూడా ఏదాదికొక మారైనా ఆవిశ్వదాతను స్మరించుకొం దాము మన ప్రతిష్ఠించియా ఆంధ్రపత్రిక [illegible] ఇదే మనఆంధ్రులమానం పోగొట్టువారులు మన్నదృశ్యం''

గాంధిజీ సత్యాగ్రహము చేయునందుకు కారణము

వినోబా భావేగారి తర్వాతవచ్చేసత్యాగ్రహిలక్షణం

గాంధీమహాత్ముని దీర్ఘప్రకటన

వర్ధా, అక్టోబరు ౧౫

గాంధిమహాత్ముడు క్రిందిదీర్ఘప్రకటన నిచ్చినారు

కార్యసంఘమువారితో నేనుమాటలాడి బర్పించినాను అపుడునేను నిర్ధారణచేసికొని నంతవరకు నాశాసనోల్లంఘన పథకమును వివరణ చేసితిని,

ఉద్యమభారమంతయు నాకు అప్పగించబడి యుండినను కార్యసంఘసభ్యులలో ఆలోచిం చనుండ మొదటిచర్యగైకొనవలెనని నేనుఉద్దే శ్యపడలేదు అహింసాచర్యయందు ఎవడుగాని తనసహచరులతోకలిసి ఒక్కమనస్సువలె ఒ క్కమనస్సుతోను ఒక్కహృదయముతోను ప నిచేయవలసియుండును విధేయత ఉండునట్లుచే యుటకుగాని, ఆదేశములప్రకారము నడుచు నట్లు చేయుటకుగాని మరియొకమార్గములేదు

అభిప్రాయభేదము

నామార్గము సుఖముగాలేకుండెనని నేనుఒ ప్పుకొనకతప్పదు ఇద్దరుసభ్యులు చాలపట్టుదల తో ప్రతికూలముగనుండిరి వారలమనస్సుకు వి శ్వాసముకలిగించుటకు నేనెంతయోప్రయత్నించి తిని కాని, నేనుఓడితినని చెప్పుకొనవలసియు న్నది

అయినను విధేయతచూపుటకై వారుతమకు సాధ్యమైనంతవరకుఆదేశములప్రకారము నడుచు కొనగలరు శాసనోల్లంఘనమెంత జరుగవలెను, దానికి షరతులేవియుండవలెనను విషయమున మాత్రమే భేదాభిప్రాయముండెను

ప్రతికూలాభిప్రాయము లెవరు ప్రకటించుచుండినను వారిలను కొనినదానికంటె నాప థకము తగ్గగలదనిచూపుటకై అంతమట్టుకు సం బంధించినచర్చను తెలియపరచెదను, 'ఓర్పుతో వేచియుండి, ఏమిజరుగునోచూడుడు మీశక్తి కొలది ఆదేశములప్రకారము ఆచరించుడు నాపథ కమును భంగముచేయుపనిని దేనినిగాని చేయుడు మాకిది సహాయకమనిపించనిచో, మీరుచీలి పోయి మీమతము ప్రజలలో ప్రచారముచేయు డు ఆదిగూడనైన ధైర్యపద్ధతి- అదిప్రజలకు ఉ త్సాహమునిచ్చును, దానివలనప్రజలు రెండుపద్ధ తుల ప్రయోజనములెంతెంతయో గ్రహించగ లుగుదురు అంతేగాని ముఖ్యముగాకాంగ్రెసు సంస్థలాగేయు ఒక్కసేనవలెఆయినప్పుడు, అధి కారసులపథకమునకు భిన్నముగా దేనినిగాని కాంగ్రెసువారిలోఉడిరియా బోధించుటవలన, గం దరగోళము కలుగగలదు, శాసనోల్లంఘనమును ఒక్కరుచేయుచున్నాను ఆసేవ చేయుచున్నను [illegible] తక్కినవారు వారలనుండి కోరినట్టి సహాయమునొసగుచుండవలెను

కార్యపథకము

కార్యపథకమిది, తీవ్రచర్యను శ్రీవినోబాభా వేగారు ప్రారంభించగలరు అప్పటికివారుమా త్రమే దానినిచేయుచుందురు వ్యష్టిసత్యాగ్ర హముమాత్రమేకావలెను, అదియు ఆవినోబా భావేగారిచేమాత్రమే కావలెను, [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

అయితే ప్రభుత్వము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

అవసరమైన సంభాషణలను, ఉపగ్రహముల [illegible] అనేకపద్ధతులను నేను శ్రీవినోబాగారితో నాలోచించితిని మానవు [illegible] అన్నిపనులను సంపూర్ణ

అహింసాయుతముగ చేయవలెనని అభిప్రాయ ము ఒక్కడుచేయుదౌర్జన్యము రహస్యమైన ను బహిరంగమైనను ఒకమెట్టుదాటి పోరాదు కాని ఆమెట్టులోనే అది చాలప్రయోజనముగ నుండును ఒక్కడుచేయుదౌర్జన్యరాహిత్యచర్య ను దానిలో విశ్వాసములేనివారు నిందింతురు, పరిహసింతురు దౌర్జన్యరాహిత్యము తొ క్కఫలితమున ఇతయని గణించ వీలులేదు దౌర్జన్యరహితచర్యయొక్క ఫలితము లెక్కకం దనిది సాహసించిచెప్పినవారలనేకుల మాట లు అసత్యములైనట్లు నిదర్శనములు గలవు స్పష్టమైన అహింసను నేను ఎంతవరకుఉద హరించగలనో చూడవలసియున్నది

వినోబాభావే చరిత్ర

వినోబాభావేఎవరు? వారినిగ్రహించుట ఎం దుకు? నేను సబర్మతిలో ఆశ్రమము వద లినతర్వాతవారుకాలేజీవీడినఆండర్ గ్రాడ్యుయే టు ఆయనసంస్కృతపండితుడు వారు ఈఆ శ్రమమును ప్రారంభించినపుడే అందులోచేరిరి ఆయన మొదటిసభ్యుడు

ఇంకను ఎక్కువజ్ఞానమార్జించుటకైసంస్కృ తవిద్యను ఇంకనునేర్చుకొనుటకు వారు ఒకసంవ త్సరము సెలవుపొందిపోయిరి. వారుఆశ్రమము ను ఏడాదిక్రింద ఏ గంటలో వద లి పోయిరో ఆ దే గంటలో ఎవరికినిముందుగా తెల్పకుండవచ్చిచేరిరి ఆరోజే రావలసియుండెనన్న సంగతిని నేను మరచిపోయియుంటిని- ఆశ్రమములోని ప్రతి తక్కువపనినికూడ పాయిఖానాలూడ్చుట మొ దలుకొని వంటవరకు ఆయనచేసియున్నాడు-

ఆయన హృదయములో అంటరానితనము అణుమాత్రమైనను లేకుండపోయినది-అన్నిసంఘ ములసామరస్యము నాకెంత పట్టుదలతో యిష్ట మో అతనికిని అంతేపట్టుదలతోనే యిష్టము- ఇస్లాములో సత్యమైనదానిని తెలిసికొనుట కై ఆయన ఆసలుఖురానును చదువుటకై ఒకసంవ త్సరముశ్రమపడినాడు- అందువల్ల వారు అరబ్బీ భాష నేర్చుకొనినారు తన చుట్టుముట్టులనుండు ముసల్మానులతో సన్నిహితసంబంధము కలిగించు కొనుటకై ఈచదువు అవసరమని ఆయనకు తోచ పడెను-

"భారతదేశమునకు రాజకీయస్వాతంత్ర్యము అవసరమని వారివిశ్వాసము- వారు చరిత్రను సరిగా చదువుగారు- అయినను ఖాదీప్రధానమ గు నిర్మాణకార్యక్రమములేకుండ గ్రామజనులకు నిజమైనస్వాతంత్ర్యము లభించదని వారివిశ్వాస ము- చరఖాఅహింసకు అన్నిటికంటె ఎక్కువగ తగినబాహ్యచిహ్నమని వారివిశ్వాసము ఆచరఖా గారికిమతిములో చాల ముఖ్యభాగమైనది- పూ ర్వపు సత్యాగ్రహోద్యమములో వారు చురుకు గా పాల్గొనియుండిరి-

మరియెవరికి లేదు?

భారతీయులకు యుద్ధములతో సంబంధముం డుట అహింసకువిరుద్ధమను గట్టినమ్మకము వినో బా గారికిఉన్నది భారతీయులకు యుద్ధములతో సంబంధముండకూడదను గట్టినమ్మకము తమకు లేకపోయినను భారతీయులు యీ యుద్ధములో సహాయము చేయుటకు మనస్సాక్షి సంబంధమైన ఆక్షేపణ కలవారు దేశములోచాలమందివున్నా రు- అటువంటి మనస్సాక్షి సంబంధమైన ఆక్షే పణవినోబాగారికి వుండిగాని యుద్ధములు చేయుట అహింసాసిద్ధాంతమునకు విరుద్ధమనుచ దే భారతీయులు యీయుద్ధములో సహాయము చేయుగూడదని ఈయనచెప్పుచుండుటకు ముఖ్య కారణము మనస్సాక్షి సంబంధమైన ఆక్షేపణ యే చాలామంది యుద్ధములో సహాయముచేయ కూడదనుచుండుటకు ప్రధానమైన కారణముగా నున్నది- వీరిలోనుంచి ఒకరినికూడ నేను ఎన్ను కోగోరుచున్నాను-

ఆదే నడపబడినసత్యాగ్రహము

నా నాయకత్వముక్రింద జరుగుచునడపబడిన సత్యాగ్రహమిదేయని నేనుఆశించుచున్నాను ఆ ది ఏ వంటిలోపములేకుండ జరగవలెనని నేను కోరుటసహజమే ఆ నిమిత్తము నాకోరియుంగు

గాంధిజీ సత్యాగ్రహముచేయనందుకు కారణము

నొప్పునమ్మకమున్నచో వారిని నేను మొదట సత్యాగ్రహినిగా నియమించినాను. అందువలననే వారు సర్వవిధముల అర్హుడే అని దేశీయులందరును చక్కగా తెలుసుకొనగలుగుటకు వినోబాగారినిగురించి ఈసంగతులనన్నిటిని వివరముగా నేనీవ్యాసములో వ్రాయవలసిన అవసరము కలిగినది. కాంగ్రెసు అంతరించిపోకుండ వుండునట్లు ప్రస్తుతయుద్ధసమయములో సత్యాగ్రహమువల్ల ప్రభుత్వమువారికి అనవసరముగా యేవిధమైనయిబ్బందిని కలిగించగూడదనిభారతకాంగ్రెసుసంఘమువారు నిర్ణయించినారు. ఇట్లు హెచ్చుమంది సత్యాగ్రహముచేయుటకు నేనంగీకరించకపోవుటకును, సర్వవిధముల అర్హుడని నాకుతోచిన వినోబాభావేగారి నొక్కరినిమాత్రమే సత్యాగ్రహముచేయుటకు నేనునిర్ణయించుటకును యిదికూడ ఒకముఖ్యకారణమే.

నిర్మాణకార్యక్రమము

దేశములో కాంగ్రెసుసంఘము భారతదేశీయులకందరికినికూడా ప్రతినిధిఅనుటకు నిందుసంశయములేదుకాని యీవాదమును ఇతరపక్షముల వారంగీకరించుటలేదు. కనుక వాటిసంగతిని వదిలినను మనమందరము కాంగ్రెసుకు ప్రతినిధులమను గట్టినమ్మకముతో నిర్మాణకార్యక్రమమును మనఃపూర్వకముగాను సమగ్రముగాను నెరవేర్చకపోయినట్లయిన, మనముకాంగ్రెసుకును, దేశమునకునుకూడ ప్రతినిధులము కాజాలము. ప్రజలు తమవిధిని సరిగా నెరవేర్చకపోయినట్లయిన నేనుసత్యాగ్రహముచేసినను అదిసఫలముకాజాలదు వినోబాభావేగారి సత్యాగ్రహముకూడా విఫలమేఅగును. కాబట్టిప్రజలందరు ముఖ్యముగా కాంగ్రెసువారందరును నిరంతరము నిర్మాణకార్యక్రమమును నెరవేర్చుచు అదేరీతిగా మనఃపూర్వకముగా సత్యాగ్రహముచేయతలపడవలెను. ఉత్తమాటలతో సహకారము చేయుటవల్ల లాభములేదు. పనిచేయవలెనుగాని కేవలము ఉపన్యాసాలవల్లను, వ్యాసాలవల్లను, ప్రయోజనముగలుగదు.

౧. కాంగ్రెసులో సభ్యులుగాఉన్న స్త్రీపురుషులందరును ప్రతిరోజు రాటములమీదగాని తకిలీలమీదగాని నూలువడుకుచుండవలెను ఈరీతిగా ఏరుతపరిమితముగా నూలునుతయారుచేసి వాడించవలెను. ౨. అస్పృశ్యత పూర్తిగా అంతరించిపోవలెను. ౩. వివిధమతములవారికి స్నేహభావము రోజురోజుకు అధికమవుచుండవలెను. ౪. ప్రజలలో యొకరికిని యొకరును యేవిధమైన అన్యాయముగాని, చేయగూడదు. సంఘమునకు న్యాయము. సమానహక్కులు అనురెండును రాతిపునాదులవంటిసుస్థిరమైన మూలాధారములు. ఇవిలేకపోయినచో దేశమంతటను అహింసపూర్తిగావ్యాపించి స్థిరపడజాలదు.

కాంగ్రెసువారిలో నాచేసియుంచబడిన నాగురుత్వ యితరులెవ్వరును యిప్పుడు సత్యాగ్రహముచేయుటలేదు. ఇవిఅన్నిటికంటెను చాల ముఖ్యమైనసంగతి. కాంగ్రెసువారవలంబించిన యీపంథను తిరస్కరించినట్లయిన సహకారము అంతరించిపోవును మరియు నేను వినోబాభావేగారును కాంగ్రెసుయొక్క ప్రతినిధులమను విషయమున నాసలహాను తిరస్కరించినచో అంగీకరించలేదని స్పష్టమగును.

కాంగ్రెసువారందరూ నాసలహాలన్నిటికిని అంగీకరించి మనఃపూర్వకముగా నాకుసహకారముచేసినట్లయిన మనకు నాకస్వాతంత్ర్యము లభించుటయేకాకుండ స్వరాజ్యముకూడా మనకు అతిసన్నిహితమగునని నేను ధైర్యముగాచెప్పగలను. నామాటయందు గట్టినమ్మకముతో నేను కోరినప్రకారము కాంగ్రెసువారు నాకు సహాయముచేయుటవల్ల వారికేవిధమైన నష్టముకలుగదు. కేవలము అహింసాసత్యములపైననే ఆధారపడిన స్వాతంత్ర్యోద్యమమునకు వారదికమైన సహాయముచేసినవారగుదురు.

సమస్యయొక్క సారాంశము

"యుద్ధముచేయుట అహింసాసిద్ధాంతమునకు విరుద్ధమగుటచే, యీయుద్ధములో భారతీయులు బ్రిటిషువారికి సహాయముచేయుట రాజకీయకారణములవల్ల మనస్వాతంత్ర్యవిరోధికమగును, భారతీయులు యీయుద్ధములో బ్రిటిషువారికి యేవిధముననుగాని సహాయము చేయగూడదని యిప్పుడు వినోబాభావేగారు ప్రజలకుబోధించుదురు- ఇవి రెండుకూడా ప్రధానమైనవాక్యములు- యుద్ధములో భారతీయులు ప్రభుత్వమువారికి సహాయము చేయకపోవుటకు రెండును ముఖ్యకారణములే-

౧౦ వ పేజి చూడుడు

మోడరన్‌లేడి

కర్త వారణాశి గారు
ప్రకాశకులు మోడరన్ పబ్లిషింగుహౌసు.
రాజమండ్రి.

వుటలు ౨౮-వెల ౬ అణాలు

దీనికి నవలఅని పేరు పెట్టినారు. చిన్నకథ అంటే బాగుంటుంది ఇందు ఒకక్రైస్తవవిద్యార్థి (గాజుమేటు) స్త్రీస్వాతంత్ర్యచ్ఛచే పెండ్లిచేసుకొనక వ్యభిచరించినకథకలదు. భాషవ్యావహారికం ఇంగ్లీషుపదాలు చాలావాడినారు అవి శుద్ధాంధ్రులకు తెలియవు. ఈపుస్తక ఇంకను భావికాలమున వదలకుండుట విచారహేతువు. నవలలో నవ్యతఅంతగాలేదు అయితే ఇట్టిసంఘటనలుకూడా యీకాలములో జరుగుచుండిన ఆశ్చర్యంలేదు

గోలకొండగ్రంథాలయము

రెండో ప్రపంచయుద్ధము!
(తెలుగు భాగము)

ఇదిఆంధ్రకేసరి గ్రంథమాల వారిరచనపుస్తకము. ఈ పుస్తకముయొక్క రచయిత ... ఆంధ్రకేసరి గ్రంథమాల ... వెల ... (దక్కను)"

ఈ గ్రంథమున యీ ప్రపంచ యుద్ధము ... ముఖ్యముగ ... సంగతులు ... వర్సెలీసు సంధిలో జేరలేదని ... పరిస్థితులను ... అయిఅయితనములో జరుగుచుండెను ... వర్సెలీసుసంధికి ... యుద్ధమున ... భూమిభాగములో ... ఈ వెంకటిరావు గారు వర్సెలీసుసంధినాటినుండి ... జర్మనుల ... యుద్ధము ... నేటివరకు ... వచ్చినవి ... ఇవి ... ముఖ్యమైనవి

